BHARATH SAMACHAR DIGITAL

23, నవంబర్ 2025, ఆదివారం భారత్ సమాచార్

‘ప్రార్థన సమయం’ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం



భారత్ సమాచార్, నంద్యాల జిల్లా: డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రార్థన సమయం మినిస్ట్రీ ఆధ్వర్యంలో 182వ ఆదివారం సేవా కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన వీరేంద్ర తండ్రి విక్టర్ బాబు ఇటీవల మరణించడంతో, ఆయన జ్ఞాపకార్థం ఆసుపత్రిలో ఉన్న రోగులు, గర్భిణీలు, బాలింతలకు రొట్టె, పప్పు, గుడ్డు, అరటిపండ్లు పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమాన్ని జానా ప్రభాకర్ చేతుల మీదుగా నిర్వహించారు. కార్యక్రమానికి రూ. 2000 ఖర్చు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. నలుగురి ఆకలి తీర్చడంలో అందరూ భాగస్వాములు కావాలని జానా ప్రభాకర్ పిలుపునిచ్చారు. రొట్టె తీసుకున్న రోగులు దాత తండ్రి విక్టర్ బాబు ఆత్మశాంతి కోసం ప్రార్థించారు.

© 2025 Bharath Samachar